

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 4-8-2026 www.prajajyothinews.com పేజీలు : 8



- మద్దతుగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి
- భారీగా పోలీసుల మోహరింపు

మిగతా 2లో...

## యాదాద్రి పవర్ ప్లాంట్ వద్ద భూ బాధితుల ఆందోళన

# ఉన్నత విద్య.. అందని ద్రాక్షేనా..?




నల్గొండ, ఆగస్టు 3
ఇంటర్మీడియెట్ వరకు చదువులు వెళ్లదీసిన విద్యార్థులు అంతటితోనే ఆపేస్తున్నారు. ఇంటర్ తర్వాత చదవాలనే కోరిక ఉన్నా అందుబాటులో డిగ్రీ కళాశాల లేక పట్టణాల్లో చదివే ఆర్థికస్థోమత లేక ఎందుకొచ్చిన చదువులంటూ ఇంటర్‌తోనే సరిపెట్టు కుంటున్నారు. మారుమూల మండలమైన బెజ్జూరులో డిగ్రీకళాశాల లేకపోవడంతో అనేకమంది పేదవిద్యార్థులు ఇంటర్‌తోనే చదువును ఆపేస్తూ ఉన్నతవిద్యకు దూరం అవుతున్నారు. పట్టణ ప్రాంతాలకు దూరంగా ఉన్న మండలాల్లో డిగ్రీకళాశాలలను నెలకొల్పుతామని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిదులు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో అనేకమంది విద్యారులు డిగ్రీ చదువుకు వెళ్లలేక ఇంటర్‌తోనే ముగించేస్తున్నారు. ఇంటర్ పరీక్షలు పూర్తయిన తర్వాత ఉన్నతచదువులకు వెళ్లలేక ఇంటర్మీడియెట్ చదువులకు స్వస్తి పలుకుతున్న వారిలో అధికశాతం బాలికలే. వీరిలో ఎంత ప్రతిభ ఉన్నా ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడం, ప్రస్తుతం ఆడపిల్లలపై జరుగుతున్న దురాఘాతాలకు భయపడి దూర ప్రాంతాలకు బాలికలను పంపడానికి తల్లిదండ్రులు ఇష్టపడకపోవడమే మరో కారణం. అందరికీ అందుబాటులో ఉన్నతవిద్య అంటూ ప్రకటనలు చేస్తున్న పాలకులు ఆ దిశగా అడుగులు వేయడం లేదు.

మారుమూల మండలాల్లో ఉన్నతవిద్యను ప్రోత్సహిస్తే గ్రామీణప్రాంతాల్లో విద్యా కుసుమాలు వికసించే అవకాశం ఎంతైనా ఉంది.



5 లో..

## నేటి ప్రజావాణికి 117 దరఖాస్తులు

- ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
- ఆన్‌లైన్ పోర్టల్‌లో వెంటనే నమోదు చేయాలి
- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

# పచ్చటి వనం.. స్వాగత తోరణం..

- ప్రకృతివనంలా మారిన పోలీస్ స్టేషన్-ఎటు చూసినా ఆహ్లాదమే
- పువ్వుల తోటలకు పసందు-ఆవేశాలకు సెలవు.. ప్రశాంతతకు నెలవు
- తీరొక్క మొక్కలతో.. ఆకర్శించే అందాలు-ఆదర్శవంతంగా తీర్చేదిశగా పోలీస్ స్టేషన్

నూతనకల్, ఆగస్ట్ 03(ప్రజాజ్యోతి):
ఒకప్పుడు పోలీస్ స్టేషన్ కు వెళ్లాలంటే అదో రకమైన భయం.. స్టేషన్ ముందు నిలబడి చూడాలంటే ఏదో తెలియని వణుకు.. ధైర్యం చేసి స్టేషన్ లోపలికి వెళితే గుబులు.. యూనిఫాంలో ఉన్న పోలీస్ కు ఎదురుగా నిలబడాలంటే అరికాళ్లలో చల్లచెమటలు.. కానీ నూతనకల్ పోలీస్ స్టేషన్ అలా కాదు.. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు పర్యావరణ ప్రేమికులుగా సమస్యలతో

మిగతా 6లో...



# సంపూర్ణ ఆరోగ్యానికి అమృతధార అమ్మపాలు



**హాలియా,ఆగస్టు3(ప్రజా జ్యోతి):**
చిన్నారుల సమగ్ర వికాసానికి, నిండు నూరేళ్ల ఆయుష్షుకు అమ్మపాలే శ్రీరామరక్ష అని, తల్లిపాలు పొందడం ప్రతి శిశువు ప్రాథమిక హక్కు అని సూపర్వైజర్ రమాదేవి స్పష్టం చేశారు.సోమవారం మండలంలోని అలీనగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు, కుటుంబ సభ్యులకు తల్లిపాల మహత్వాన్ని వివరించే ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ జీవితానికి స్థిరమైన పునాది తల్లిపాలు అని ఉద్ఘాటించారు నవజాత శిశువుకు ముర్రుపాలే తొలి టీకాగా దివ్యౌషధంగా పనిచేస్తాయని తెలిపారు.బిడ్డ జన్మించిన మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించడం అత్యంత ఆవశ్యకమని,తొలి ఆరు నెలల పాటు కేవలం అమ్మపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు.ఆరు నెలలు పూర్తయిన తర్వాత రెండేళ్ల లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు బలవర్ధకమైన అనుబంధాహారంతో పాటు తల్లిపాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.అప్పుడే ఆరోగ్యవంతమైన తల్లి, దృఢమైన శిశువుతో కూడిన ఆనందమయ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, శివరాం,ఆశా కార్యకర్త వహీదా, అంగన్వాడీ టీచర్ ఫర్జానా, ఆయా మంగమ్మ,వివో సుశీల గ్రామస్థులు,పాల్గొన్నారు.

# విద్యార్థినులకు దాతృత్వ హస్తం క్రీడా దుస్తుల అందజేత

**రూ.20 వేల విలువైన దుస్తులు అందించిన ఘనగాని రాజు**

**లక్ష్య సాధనతో ముందుకు సాగాలి:ఎంఈఓ బోయిని లింగయ్య**



**తుంగతుర్తి, ఆగస్టు 3, (ప్రజా జ్యోతి):**
లక్ష్యసాధనతోనే విజయాలు సాధ్యం అనిక్రీడల తో పాటు చదువులో రాణించి విద్యాలయానికి, తల్లిదండ్రులకు కీర్తి తేవాలనీ ఎంఈఓ బోయిని లింగయ్య ఆకాంక్షించారు.మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం విద్యార్థినులకు రూ.20 వేల విలువైన క్రీడా దుస్తులను దాత ఘనగాని రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) బోయిని లింగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ బోయిని లింగయ్య మాట్లాడుతూ... విద్యార్థులు తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి తూర్పుగూడెం గ్రామానికి చెందిన దాత ఘనగాని రాజు స్వచ్ఛందంగా రూ.20 వేల విలువైన క్రీడా దుస్తులను అందించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి (ఎస్ఓ) వసంత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ వద్ద భూ బాధితుల ఆందోళన

**-మద్దతుగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి -భారీగా పోలీసుల మొహరింపు**





**మిర్యాలగూడ, ఆగస్టు 03,( ప్రజాజ్యోతి ):**
నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద సోమవారం పలు గ్రామాలకు చెందిన ఎన్క్రోచ్మెంట్ భూ బాధితులు ఆందోళనకు దిగారు. ప్లాంట్ పరిసర గ్రామాలైన వీర్లపాలెం, తాళ్ళ వీరప్పగూడెం, నర్సాపూర్, సాత్ తండా, పెద్ద తండా తదితర గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ప్లాంటు వద్దకు చేరుకొని బయట ఇచ్చి ఆందోళన దిగారు. ఈ సందర్భంగా పలుకులు మాట్లాడుతూ ప్లాంట్ నిర్మాణ సమయంలో ప్రభుత్వ, ఆటవీ భూముల్లో ఏళ్ల తరబడి సేద్యం చేసుకుంటూ ఉన్న తమకు అప్పటి ప్రభుత్వం, జెన్కో అధికారులు నష్టపరిహారం అందిస్తామని, పట్టా భూములను కోల్పోయిన తో పాటు అన్ని అవకాశాలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ దశబ్ద కాలం గడిచినా సమస్యల పట్ల పరిష్కారం చూపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్లాంట్ ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి పెద్దెత్తున నినాదాలు చేశారు.నిర్వాసితులకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మద్దతు:- ఈ ధర్నా వద్ద చేరుకున్న సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి భూ బాధితులకు పూర్తి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలన్నారు.భూములు కోల్పోయిన ప్రతి కుటుంబంలో ఒకరికి ప్లాంట్లో ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.భూ బాధితుల ఆందోళనతో ప్లాంట్ ప్రాంగణానికి పోలీసులు భారీగా చేరుకున్నారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆపేది లేదని నిర్వాసితులు స్పష్టం చేశారు. జంతువుకు సంబంధించిన అధికారులు కొందరు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఆందోళనకారులతో మాట్లాడారు. సమస్య ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.



# రాఘవ పురం ఎక్స్ రోడ్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ కి శుభాకాంక్షలు తెలిపిన కీసర సంతోష్ రెడ్డి



**మోతె ఆగస్టు 3 ( ప్రజా జ్యోతి ):**
మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .గ్రామ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్, ఉప సర్పంచ్ తాటికొండ సుజిత్ రెడ్డి, సమక్షంలో పార్టీ కార్యకర్తల ఆమోదంతో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా కారింగుల లింగమూర్తిగౌడ్,ఉపాధ్యక్షులుగా బత్తిని రవి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కోల కృష్ణ గౌడ్. వర్కింగ్ ప్రెసిడెంట్ గా బట్టి పెల్లి సతీష్ గౌడ్, కోశాధికారిగా బొడ్డు గురవయ్య గౌడ్, ప్రచార కార్యదర్శిగా తాటికొండ సోమిరెడ్డి. కన్మంతా రెడ్డి వెంకట్ రెడ్డి. సహాయ కార్యదర్శులుగా రాచకొండ సోమయ్య గౌడ్. అర్వపల్లి లింగయ్య. పజ్జురి చిన్న వెంకన్న. శేషగాని వెంకన్న గౌడ్. గ్రామ సోషల్ మీడియా బట్టి పెల్లి సైదులు గౌడ్, గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ కి మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి పార్టీ కండువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్. బొడ్డు వెంకట్ గౌడ్.యూత్ నాయకులు కోలఅక్షయ్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోలనర్సయ్య గౌడ్. బత్తిని శ్రీనివాస్ గౌడ్. కోల రవి. కోల ఉపేందర్. కారింగుల సైదులు గౌడ్.కారింగుల జానయ్య గౌడ్. కారింగుల రవి గౌడ్ . కోల సతీష్ గౌడ్. కోల రాము గౌడ్. కోల ఉప్పయ్య గౌడ్. బత్తిని నాగరాజు గౌడ్. బత్తిని జానయ్య గౌడ్ కారింగుల రవి గౌడ్ . కోలరవీందర్ గౌడ్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లను లాక్కెళిన్న వారి పై చర్యలు తీసుకోవాలి



**నాగారం ఆగస్టు 03 ప్రజా జ్యోతి:**
తెలంగాణ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన ఇసుక వాహనం నాగారం మండలం పేరబోయిన గూడెం రీచ్ నుండి రెండు ఇసుక ట్రాక్టర్లను చిత్తలూరు గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ట్రాక్టర్ డ్రైవర్ల పై దాడి చేసి వారి వద్ద ఉన్న డబ్బులను లాక్కొని ట్రాక్టర్లను దౌర్జన్యంగా లాక్కొని భయాందోళనకు గురి చేస్తున్నారు.రెవెన్యూ మైనింగ్ అధికారులు ఇసుక రీచ్ లో హద్దులు నిర్ణయించి సమస్య పునరావృతం కాకుండా చూడాలని కోరారు.హద్దులు దాటితే అధికారులు చర్యలు తీసుకోవాలి కానీ ప్రవేట్ వ్యక్తులు ట్రాక్టర్లను తీసుకుని వెళ్లడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ట్రాక్టర్లు తీసుకెళ్లిన వారిపై తగు చర్యలు తీసుకొవాలిని అని కోరారు.

## లింగాల చంద్రమ్మ కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన లింగాల చంద్రమ్మ అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వాకిటి లక్ష్మమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ వాకిటి బాల్‌రెడ్డి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మునుకుట్ల నరేష్, పకీరు దేవేందర్‌రెడ్డి, వాకిటి జంగారెడ్డి, నాంపల్లి రవీందర్‌రెడ్డి, నోముల శ్రీనివాస్‌రెడ్డి, లింగాల మధు, శంకర్, దోసపాటి కృష్ణ, బాలరాజ్, సుమన్, మల్లేష్, వంగూరి స్వామి, పరమేష్, కందుకూరి సైదులు తదితరులు పాల్గొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యం

**- వీవర్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ అరుణ్ కుమార్ ఐఏఎస్**



**భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 03 (ప్రజాజ్యోతి):** పోచంపల్లి ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలకు ఎంపికైన వారికి ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీవర్ సర్వీస్ సెంటర్ తెలంగాణ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఐఏఎస్ హాజరై లబ్ధిదారులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం వీవర్ సర్వీస్ సెంటర్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. పైచాన్ కార్డు కలిగిన ప్రతి చేనేత కార్మికుడు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేనేత కార్మికులకు వర్క్‌షెడ్లు, అసు మెషిన్లు, ఉచిత లూమ్స్ వంటి సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇందుకు అర్హులైన కార్మికులు దరఖాస్తుల ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. రానున్న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి బహుమతులు పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కొన్ని చేనేత కార్మిక కాలనీలలో సరైన రిజిస్ట్రేషన్ లేకపోవడంతో పలు పథకాల ప్రయోజనాలు అందడం లేదని, దీనిపై స్థానిక అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీవర్ సర్వీస్ సెంటర్ సీఈవో తడక రమేష్, తడక రజిని, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, వెంకటరమణ, సిల్క్ సొసైటీ అధ్యక్షుడు చింతకింది రమేష్, మాజీ కౌన్సిలర్ భోగభాగమతి విష్ణు, టీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు వలం దాస్ ప్రవీణ్, చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్, డైరెక్టర్లు గుండు రాజేశ్వరి, బిట్ల గణేష్, కటికం శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్క పురుగుల బెడద.. గోదాం ధాన్యం తరలించాలి

**- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన 17వ వార్డు కౌన్సిలర్ ఉమామహేశ్వరి**

**- మార్కెట్ గోదాం ధాన్యంతో 17, 18 వార్డుల ప్రజలకు ఇబ్బందులు**



**చౌటుప్పల్, ఆగస్టు 3 ( ప్రజా జ్యోతి):** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని గోదాంలో నిల్వ ఉన్న ధాన్యం కారణంగా లక్క పురుగుల బెడద పెరిగిందని, వెంటనే ధాన్యాన్ని తరలించి సమస్యను పరిష్కరించాలని 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కోరారు. ఈ మేరకు సోమవారం ఆమె ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. మార్కెట్ గోదాంలో చాలాకాలంగా నిల్వ ఉన్న ధాన్యం నుంచి లక్క పురుగులు పెద్ద సంఖ్యలో వ్యాపించి సమీపంలోని 17, 18 వార్డుల ఇళ్లలోకి చేరుతున్నాయని ఆమె తెలిపారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తినే పదార్థాల్లో పురుగులు పడటంతో పాటు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి గోదాంలోని ధాన్యాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలని, బాధిత ప్రాంతాల్లో క్రిమిసంహారక మందులు పిచికారీ చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కౌన్సిలర్ విజ్ఞప్తి చేశారు.

# గత ప్రభుత్వం లో నిరుపేదలకు కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లు యధావిధిగా వారికే ఇవ్వాలి


**ఒక్కటి కూడా తొలగించిన మెరుపు ధర్నా నిర్వహిస్తాం -బి ఆర్ ఎస్ డిమాండ్**



**భువనగిరి, ఆగస్ట్ 3(ప్రజాజ్యోతి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్,రెడ్డి,కృషి తో నిర్మించిన 444,డబుల్ బెడ్,రూమ్ ఇండ్లను ప్రభుత్వ,అధికారులైన కలెక్టర్ ఆర్డిఓ ఎమ్మార్వో సమక్షంలో అర్హత గల లబ్ధిదారుల నుండి లాటరీ పద్ధతిలో ఇవ్వడం జరిగింది మరియు,వచ్చిన లబ్ధిదారుల మీద కూడా రెండు మూడు సార్లు ఎంక్వయిరీ చేసి వారికి పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత ఎమ్మెల్యే,లబ్ధిదారుల నుండి కొంతమందిని తీసివేసి కొత్త వారికి ఇస్తామని ఈ మధ్యకాలంలో చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగా ఇప్పుడు అధికారులు ఎంక్వయిరీ పేరిట ఎప్పుడో 10,సంవత్సరాల క్రితం ప్లాటు కొనుక్కొని అమ్మివేసినా కూడా దానిని సాకుగా చూపిస్తున్నారు. మరియు కులవృత్తుల పేరిట గత ప్రభుత్వంలో వారి పేరు మీద మీటర్ ఉంటే ఫ్రీ కరెంటు ఇవ్వడం జరిగింది. దానికిగాను కొంతమంది మీటర్లు వారి పేరు మీద అప్లై చేసుకొని ఫ్రీ కరెంటు పొందడం జరిగింది. అయితే ఇప్పుడు అధికారులు మీకు మీటర్ ఉందంటే ఇల్లు ఉన్నట్టే అని చెప్పి వారిని కూడా అనర్హులుగా,చూపడానికి కారణాలు వెతుకుతున్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి గత ప్రభుత్వంలో పట్టాలు,ఇచ్చిన 444 మందికి ఏకకాలంలో ఇండ్లను వెంటనే మిగిలిపోయిన పనులను పూర్తి చేసి అప్పగించాలని మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు,మరియు మాజీ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# చింతకుంట్లలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు వేగవంతం చేయాలి

**అన్ని ప్రభుత్వ, అసైన్డ్ భూములను సర్వే చేసి కబ్జాల నుంచి కాపాడాలని గ్రామస్థుల విజ్ఞప్తి**



**కొండమల్లేపల్లి, ఆగస్టు 3,(ప్రజాజ్యోతి):** చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను పరిరక్షించేందుకు రెవెన్యూ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ)ను కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ఈరోజు ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రచురితమైన భూకబ్జాలకు సంబంధించిన వార్తపై ఎంఆర్ఓ వెంటనే స్పందించడం అభినందనీయమని తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ సర్వే నెం. లో ఉన్న అన్ని ప్రభుత్వ భూమికి సంబంధించిన రికార్డులను పూర్తిగా పరిశీలించి, ఆ భూమికి వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తిని శాశ్వతంగా రక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ సర్వే నంబర్ల భూములను సమగ్రంగా సర్వే చేసి, ప్రభుత్వ భూములతో పాటు అసైన్డ్ భూములను కూడా కబ్జాల బారిన పడకుండా రక్షించాలని కోరారు. ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములను ఆక్రమించి సాగు చేస్తున్నట్లు గుర్తిస్తే వాటిని వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని, ఆయా భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి శాశ్వత రక్షణ కల్పించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములు, పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములు భవిష్యత్ తరాలకు సురక్షితంగా ఉండేలా రెవెన్యూ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: పస్కుల శ్రీను, సేవా మధర్, కొప్పుల్ శివ, మేకుల వినోద్, కలగోని రమేష్, చింతకుంట్ల గ్రామ ఉపసర్పంచ్ దాసరి బాలకృష్ణ, మాధగోని అంజి, పంది నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల మాయలో పడొద్దు.. భవిష్యత్తును బలిచేసుకోవద్దు

**- చెడు స్నేహాలకు దూరం.. లక్ష్య సాధనే మార్గం- విద్యార్థులకు నార్కోటిక్స్ అవగాహన సదస్సు**

**- చౌటుప్పల్ సీఐ జి.మన్మధ కుమార్**




**చౌటుప్పల్, ఆగస్టు 3 ( ప్రజా జ్యోతి ):** విద్యార్థులు మాదకద్రవ్యాల మాయలో పడి తమ బంగారు భవిష్యత్తును బలిచేసుకోవద్దని చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సీఐ) జి. మన్మధ కుమార్ హితవు పలికారు. చౌటుప్పల్ లోని నారాయణ పాఠశాల ఆవరణలో సోమవారం విద్యార్థులకు 'నార్కోటిక్స్‌పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ... నేటి యువత క్షణికానందం కోసం డ్రగ్స్, గంజాయి వంటి చెడు అలవాట్లకు బానిసలై జీవితాలను అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుపై ఏకాగ్రత వహించాలని, చెడు స్నేహాలకు, ప్రలోభాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం, రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. సమాజంలో డ్రగ్స్ రహిత వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులతో కలిసి నడుస్తామని, డ్రగ్స్‌కు బానిస కాబోమంటూ విద్యార్థులంతా ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవనం వివాదం.. ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన




**చింతలపాలెం, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** గుడిమల్కాపురం గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని వెంటనే ప్రారంభించి, హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం చింతలపాలెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, అక్కడి నుంచి ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో భూపాల్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను అధికారులు తక్షణమే అమలు చేసి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని తెరిచి ప్రజాప్రతినిధులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. గ్రామ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నూతన గ్రామపంచాయతీ భవనంలోనే పరిపాలన కొనసాగించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మధిర సత్యనారాయణ రెడ్డి, మోర్తల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి,చింతలపాలెం సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, గుడిమల్కాపురం ఉపసర్పంచ్ మెడిశెట్టి నరసింహారావు, రామా ప్రభాకర్, షేక్ మైబల్లి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గుడిమల్కాపురం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్‌టీఐ దరఖాస్తు చేస్తే బెదిరింపులు,వేధింపులు

**-సమగ్ర విచారణ చేసి రక్షణ కల్పించాలని ఆర్డీఓ కు వినతి**



**మిర్యాలగూడ,ఆగస్టు 03,( ప్రజాజ్యోతి) :** సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) ద్వారా దరఖాస్తులు చేసినందుకు నిడమనూరు తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్, మరికొందరు తమను బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ నిడమనూరు మండలం వెణిగండ్ల గ్రామానికి చెందిన పలువురు బాధితులు సోమవారం మిర్యాలగూడ ఆర్డిఓ ఎస్.రమణారెడ్డికి లిఖితపూర్వకంగా ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. బాధితులు ముదిగొండ్ల గోపాల్, ముదిగొండ్ల ఈశ్వర్, ముదిగొండ్ల కోటేష్, కట్టబోయిన గోవర్ధన్‌లు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, భూ సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని పొందేందుకు గతంలో నిడమనూరు తహసీల్ కార్యాలయంలో పలుమార్లు ఆర్‌టీఐ దరఖాస్తులు సమర్పించామని తెలిపారు. దరఖాస్తులకు సంబంధించిన సమాచారాన్ని స్థానిక తహసీల్దార్ ప్రైవేటు వ్యక్తులకు చేరవేశారని ఆరోపించారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 20న కొందరు ప్రైవేటు వ్యక్తులు ఫోన్ చేసి బెదిరించారని, అప్పట్లోనే ఆర్డీఓకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు పేర్కొన్నారు. జూలై 30న సాయంత్రం ఆర్‌టీఐ దరఖాస్తు సమర్పించేందుకు వెళ్లిన ముదిగొండ్ల కోటేష్‌ను కార్యాలయంలో ఉన్న కొందరు వ్యక్తులు బూతులు తిడుతూ, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. భూమి రికార్డులు, పట్టాలకు సంబంధించిన విషయాల్లో సంతకాలు చేస్తే కేసుల్లో ఇరికిస్తామని బెదిరించినట్లు తెలిపారు. జూలై 31న దరఖాస్తును స్వీకరించిన తహసీల్ కార్యాలయ సిబ్బంది తమ పట్ల విచిత్రంగా ప్రవర్తిస్తూ నిరంతరం బెదిరింపులకు పాల్పడుతున్నారని, తమకు ప్రాణహాని ఉందని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. బెదిరింపులకు సంబంధించిన కాల్ రికార్డింగ్ తమ వద్ద ఉన్నదని పేర్కొంటూ, వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపర చర్యలు తీసుకుని తమకు రక్షణ కల్పించాలని ఆర్డిఓ ను కోరారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**–సర్పంచ్ నాగలక్ష్మి**



**నూతనకల్... ఆగస్టు 03 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ జటంగి నాగలక్ష్మి, గణేష్ యాదవ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గతంలో నిరుపయోగంగా ఉన్న బోర్లను మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగలక్ష్మి మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం కోసం గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరికంటి అనసూర్య పంచాయతీ కార్యదర్శి వెంకన్న గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా దేవిరెడ్డి లక్ష్మారెడ్డి



**చింతలపాలెం, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా చింతలపాలెం మండలం గుడిమల్లాపురం గ్రామానికి చెందిన దేవిరెడ్డి లక్ష్మారెడ్డిని నియమించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతిపాదన మేరకు ఈ నియామకం జరిగినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య విడుదల చేసిన నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి లక్ష్మారెడ్డి తన నియామక పత్రాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వరుసగా రెండోసారి అవకాశం కల్పించిన పార్టీ అధిష్ఠానానికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

# నూతన ఎస్సై జగన్‌కు బీఆర్ఎస్ నాయకుల ఘన సన్మానం




**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** పోచంపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జె. జగన్ గారిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్ కు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలనర్సింహ, జిల్లా నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్, నోముల మాధవరెడ్డి, జంగయ్య, సీతయ్య, సీత శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలను ప్రకృతి వనాలుగా తీర్చిదిద్దాలి

### -సర్పంచ్ కృష్ణనాయక్



**నూతనకల్.. ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** పల్లెలను ప్రకృతి వనాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని మండల పరిధిలోని బక్కహేమ్లు తండా సర్పంచ్ కృష్ణనాయక్ అన్నారు.. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం ఆయన మొక్కలు నాటి నీరు పోశారు.. అనంతరం మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో అవసరమని సూచించారు.. నాటిన మొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంటుందని అన్నారు.. ప్రతి వ్యక్తి మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యవతి, ఏఎన్ఎం శాంత, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి 13వ వర్ధంతి



**రామన్నపేట, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి) :** మాజీ మంత్రి, రామన్నపేట మాజీ శాసనసభ్యుడు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పురుషోత్తం రెడ్డి ప్రజాసేవ, అభివృద్ధి కార్యక్రమాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటే రమేష్, ఎండి నాసర్, వనం విటల్, వనం నరసింహ, సాల్వేర్ అశోక్, వనం చంద్రశేఖర్,, లవణ ఉపేందర్, గోదాసు శ్రీమన్నారాయణ, కేశవ్ దాస్ వెంకటేష్, రాపోలు రాజశేఖర్,ఆముద లక్ష్మణ్, అనంత రాఘవులు కుమార్, కొమ్ము నాగరాజు, ఎర్ర నరసింహ, మేడి రాములు, చొల్లేటి పాండురంగ చారి , సైదాచారి,ఆముద లక్ష్మణ్, గురజాల మహేష్ రెడ్డి, మేడి శంకరయ్య, బొడ్డు సైదులు,మాధవరావు సింధియా, మొహమ్మద్ అజార్, మేడి ధ్రువ, ,తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10లోగా ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలన పూర్తి చేయాలి

### తహసీల్దార్లతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(ప్రజాజ్యోతి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్) ప్రక్రియను ఈ నెల 10వ తేదీలోగా వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం జారీ చేసిన తాజా ఆదేశాల మేరకు బీఎల్‌వోలు ఇంటింటి సర్వే పూర్తి చేసి,ఎన్యూమరేషన్ ఫారాల సేకరణను ఆగస్టు 10 నాటికి పూర్తిచేయాలని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితాలో అబ్సెంటీ, షిఫ్టెడ్,డెత్ జాబితాలో ఉన్న ప్రతి పేరును క్షేత్రస్థాయిలో వ్యక్తిగతంగా ధృవీకరించాలని ఆదేశించారు.ఆన్‌లైన్ డిజిటలైజేషన్‌లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించినఅధికారులపైకఠినచర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు.త హసీల్దార్లు, ఆర్డీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో వెంటనే సర్వపక్ష సమావేశాలు నిర్వహించాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కనీసం 25 నుంచి 30 ఎన్యూమరేషన్ ఫారాలను యాదృచ్ఛికంగా (రాండమ్) పరిశీలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్,డీఆర్వో ప్రేమ్‌రాజ్,సూర్యాపేట,కోదాడ,హుజూర్‌నగర్ఆర్డీవోలువేణుమాధవరావు,సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఎన్నికల విభాగం అధికారులు రాజేందర్ రెడ్డి,భరత్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

### - కౌన్సిలర్ జింకల లావణ్య యాదగిరి



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ జింకల లావణ్య యాదగిరి అన్నారు.సోమవారం పురపాలక కేంద్రంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, స్టీల్ ప్లేట్లు, బౌల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్ జింకల లావణ్య యాదగిరి విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలతో పాటు ప్లేట్లు, బౌల్స్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ చంద్రకళతో పాటు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణికి 117 దరఖాస్తులు

### -ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి-ఆన్‌లైన్ పోర్టల్‌లో వెంటనే నమోదు చేయాలి

### -సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట కలెక్టరేట్ ఆగస్టు 03(ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా,రెవెన్యూ డివిజన్ స్థాయిలో స్వీకరించే ప్రతి ప్రజావాణి దరఖాస్తును తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.పాత ప్రజావాణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని,కొత్తగా వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు నమోదు చేసి నిర్దేశిత గడువులోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించిన కలెక్టర్, ప్రజలు సమర్పించిన వినతులను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరిష్కరించాలని అన్నారు.రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 117 దరఖాస్తులు అందాయి.వాటిలో భూ సమస్యలకు సంబంధించి 59, మహిళా, శిశు సంక్షేమ శాఖకు 10, పంచాయతీరాజ్ శాఖకు 7, వైద్య ఆరోగ్య శాఖకు 6, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించినవిగా అధికారులు తెలిపారు. అన్ని అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్,డీఆర్వో ప్రేమ్‌రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డీఆర్‌డీఏ పీడీ సన్యాసయ్య, సీపీఓ కిషన్, డీఈఓ అశోక్, డీపీఓ యాదగిరితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### గ్రీవెన్స్ డేలో...జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్- ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ చేపట్టాలి



**నల్గొండ ఆగస్టు 3,(ప్రజా జ్యోతి ):** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల నుంచి వచ్చిన 58 మంది బాధితులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను జిల్లా ఎస్పీకి అందజేశారు.ఈ సందర్భంగా ప్రతి బాధితుడి ఫిర్యాదును జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, వారి సమస్యలను విని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చట్టపరంగా, నిష్పాక్షికంగా విచారణ జరిపి త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసం, ఆర్థిక లావాదేవీలు, ఇతర వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# పచ్చటి వనం.. స్వాగత తోరణం

**-ప్రకృతివనంలా మారిన పోలీస్ స్టేషన్-ఎటు చూసినా ఆహ్లాదమే**

**-పువ్వుల తోటలకు పసందు-ఆవేశాలకు సెలవు.. ప్రశాంతతకు నెలవు**

**-తీరొక్క మొక్కలతో.. ఆకర్షించే అందాలు-ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన పోలీస్ స్టేషన్**





**నూతనకల్, ఆగస్ట్ 03(ప్రజాజ్యోతి):** ఒకప్పుడు పోలీస్ స్టేషన్ కు వెళ్లాలంటే అదో రకమైన భయం.. స్టేషన్ ముందు నిలబడి చూడాలంటే ఏదో తెలియని వణుకు.. ధైర్యం చేసి స్టేషన్ లోపలికి వెళితే గుబులు.. యూనిఫాంలో ఉన్న పోలీస్ కు ఎదురుగా నిలబడాలంటే అరికాళ్లలో చల్లచెమటలు.. కానీ నూతనకల్ పోలీస్ స్టేషన్ అలా కాదు.. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు పర్యావరణ ప్రేమికులుగా సమస్యలతో వచ్చే ప్రజలకు పచ్చటి స్వాగత తోరణాలు పరుస్తోంది.. నిర్భయంగా ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు స్వేచ్ఛాయుతమైన పచ్చటి వాతావరణం ఆహ్వానం పలుకుతోంది.. ఎటు చూసినా రంగురంగుల అలంకరణలు.. పచ్చటి వనాలు.. ఆకర్షించే పూలమొక్కలు.. పసందుగా హాయినిచ్చే ఆహ్లాదకరమైన వాతావరణం.. అన్నింటికి మించి ఎంతటి ఆవేశాలు, కుట్రలు, ఇతర సమస్యలతో, పగలతో స్టేషన్ కు వచ్చే వారిని పచ్చటి ప్రకృతితో ప్రశాంతపరిచే కేంద్రంగా నిలుస్తోంది అంటున్నరు స్థానికులు.. స్వాగతం పలుకుతున్న పచ్చతోరణం..స్టేషన్ లోకి ప్రవేశించే ద్వారం నుంచి మొదలుకొని కార్యాలయం ఆవరణలోకి వెళ్లే వరకు పూలమొక్కలు, తీరొక్క రకమైన చెట్లు, ఆకర్షించే పువ్వులతో పచ్చటి అలంకరణ దీపంలా దర్శనమిస్తోంది నూతనకల్ పోలీస్ స్టేషన్.. స్టేషన్ ఆవరణలో పూల మొక్కలతో పచ్చటి మైదానాన్ని తలపిస్తోంది.. హరితవనం లాంటి పెద్దపెద్ద వృక్షాలతో పరుకొని నిండు వనంలా కనిపిస్తోంది.. వేసవి కాలంలో స్టేషన్ కు వచ్చే వారికి నీడనిచ్చేందుకు ఠానా ముందు వేప చెట్లు.. కూర్చోవటానికి దాతలు ఇచ్చిన కుర్చీలు.. గేట్ వద్ద నుంచి



స్టేషన్ లోకి ప్రవేశించగానే పచ్చట చెట్లు.. స్టేషన్ చుట్టూ పూల మొక్కలు.. స్టేషన్ కు ప్రహరిగా మారిన టేకు చెట్లతో హాయి గొలిపే ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తోంది నూతనకల్ పోలీస్ స్టేషన్..హరితవనంలా తీర్చిదిద్దుతాం..ప్రజలకు మాత్రమే భద్రత కల్పించడమే కాదు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పచ్చటి వనాలను తీర్చిదిద్దేందుకు అనునిత్యం కష్ట పడుతాం.. విరగగాసిన పూల మొక్కలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.. స్టేషన్ ను హరితవనంలా తీర్చిదిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షించడం మన బాధ్యతగా గుర్తు చేస్తూ.. మనం ఉండే పరిసరాలను పరిశు భ్రంగా చూసుకోవడంతో పాటు పచ్చటి వాతావరణాన్ని అందించేందుకు వీలుగా చూసుకుంటున్నాం. హరితభవనాల్లో స్టేషన్ ను ఆదర్శంతంగా తీర్చిదిద్దేందుకు తీరొక్క మొక్కలను పెంచేందుకు ప్రయత్నం చేస్తాం అంటున్నారు స్థానిక ఎస్సై నాగరాజు గౌడ్..



# ప్రాణాలను నిలబెట్టిన రక్షక భటుడు

**-డయల్ 100 కాల్‌కు వెంటనే స్పందన**

**-ఉరివేసుకున్న వ్యక్తిని కాపాడిన హెడ్ కానిస్టేబుల్**

**-మెయిన్ డోర్ పగులగొట్టి సిపిఆర్ అందించి ప్రాణాలు కాపాడిన**

**- హెడ్ కానిస్టేబుల్ ఆదిమూలం శ్రీనివాస్**

**-ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యం.. మరోసారి నిరూపించిన పోలీసులు**



**నల్గొండ ఆగష్టు 3,(ప్రజా జ్యోతి ):** చండూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆదిమూలం శ్రీనివాస్ డయల్-100కు వచ్చిన సమాచారంపై కేవలం ఐదు నిమిషాల్లో ఉడతలపల్లి గ్రామానికి చేరుకుని అప్రమత్తంగా స్పందించారు. భార్య భర్తల గొడవల వివాదంతో ఒక వ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని రక్షించేందుకు మెయిన్ డోర్‌ను పగులగొట్టి లోపలికి ప్రవేశించి ఉరిని తొలగించారు. అనంతరం వెంటనే (సీపీఆర్) అందించి ఆసుపత్రికి తరలించడంతో బాధితుడి ప్రాణాలు నిలబడ్డాయి. హెడ్ కానిస్టేబుల్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, విధి పట్ల అంకితభావాన్ని స్థానికులు, ఉన్నతాధికారులు అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణ రక్షణకు పోలీసులు ఎంత వేగంగా స్పందిస్తారో ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది..

# నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

**-ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి**

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(ప్రజాజ్యోతి):**ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి,ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ,జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి నిర్ణీత గడువులోపు అన్ని ప్రక్రియలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు,అనామలీలు, మ్యాపింగ్ సమస్యలు,డీఎస్ఈ, ఏఎస్‌డీ సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.కుటుంబ సభ్యుల ఓట్లు సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఫోటో మిస్‌మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను తప్పనిసరిగా సరిచేయాలని బీఎల్‌వోలకు సూచించారు.18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని పేర్కొన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వాటి ఫోటోలు, హాజరు సంతకాలు, ఇతర వివరాలను నమోదు చేయాలని సూచించారు. ప్రత్యేక సవరణ కార్యక్రమం షెడ్యూల్‌ను కచ్చితంగా అమలు చేస్తూ నిర్ణీత గడువులోగా అన్ని ప్రక్రియలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్‌వో ప్రేమ్‌రాజ్, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ ఆర్డీవోలు వేణుమాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఎన్నికల విభాగం అధికారులు రాజేందర్ రెడ్డి, భరత్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేదు

**క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే సమస్యలు పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**భువనగిరి, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి): .** ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల సమస్యకు అద్దం పడుతుందని, అలాంటి వినతులను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన 113 వినతులను స్వీకరించారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలని సూచించారు.ప్రజావాణిలో అందిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు 65, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు 15, మున్సిపాలిటీకి 7, సర్వే అండ్ ల్యాండ్స్ శాఖకు 4, సంక్షేమ శాఖకు 3, వైద్య ఆరోగ్య శాఖకు 3, ఇరిగేషన్ శాఖకు 2, డీసీఓ (టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఇ ఐ)కు 2, డీపీఓకు 2 దరఖాస్తులు వచ్చాయి. అదేవిధంగా వ్యవసాయ, విద్య, మైన్స్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్ అండ్ బి, మార్కెటింగ్, హౌసింగ్, సివిల్ సప్లై, జీఎం ఇండస్ట్రీస్, పశు సంవర్ధక శాఖలకు ఒక్కో దరఖాస్తు అందినట్లు అధికారులు తెలిపారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండరాదని స్పష్టం చేశారు. ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా వ్యవహరించి, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి, పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ జయమ్మ, డిప్యూటీ కలెక్టర్ కృతిక, జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ అలివేలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### శాఖాపురంలో కొనసాగుతున్న
## సీజనల్ జ్వరాలపై సర్వే క్యాంపు



**నిడమనూరు,ఆగస్టు 03(ప్రజాజ్యోతి):** నిడమానూరు మండలం శాఖాపురంలో సీజనల్ జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలోకలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈవిషయంపై నిడమానూరు ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ అరవింద్ ఆధ్వర్యంలో నాల్గోవ రోజు క్యాంపు శాఖాపురం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామంలో విష జ్వరాలు ఉన్నాయో లేదో అని వారి రక్త నమూనాలు సేకరించారు. ఈసందర్భంగా నల్లగొండ జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు,నిడమానూరు డాక్టర్ అరవింద్ లు అకస్మిక తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండడం, ఇంట్లో గాబుల్లో నీరు చాలా రోజులుగా నిల్వ ఉండడం వల్లనే ఇలాంటి వైరల్ ఫివర్, డెంగీ లక్షణాలు కనిపిస్తాయి అన్నారు.వెంటనే ప్రతి ఇంట్లో నీరు నిల్వ ఉన్న చోటు వెంటనే ఆ నీటిని తొలగించాలని సూచించారు. శాఖాపురం గ్రామంలో నెల రోజులలోనే రెండోసారి క్యాంపు నిర్వహించినారు అయినా గ్రామంలో వైరల్ ఫివర్ జ్వరాలు రావడం ఏమిటని డాక్టర్ అరవింద్ ను ప్రశ్నించారు.ఈ విషయం పై డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం,ఇంట్లో నీరు నిల్వలు, వీధుల్లో చెత్తాచెదారం ఎక్కువగా పేరుకపోవడంతో వాటి మీద వాలిన దోమలు ఈగలు సంచరిస్తూ ఇలా వైరల్ ఫివర్ రావడానికి అవకాశం ఉంటుదని తెలియజేశారు.మళ్లీ శాఖాపురం గ్రామంలో వైరల్ ఫివర్ ,డెంగీ లక్షణాలు కనిపించకుండా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా గ్రామంలో నాల్గోవ రోజు ఇంటి ఇంటి సర్వే దాదాపు 90శాతం ఇల్లులు సర్వే పూర్తి చేశారు .టోటల్ ఓపి - 15జలుబు, వీక్నెస్ లాంటి లక్షణాలు ఉన్న వాళ్ళు,జ్వరాలు కేస్ - 06 టెస్ట్ - 06, బ్లడ్ శాంపిల్స్ సేకరించి నల్లగొండ ల్యాబ్ కి పంపించినట్లు డాక్టర్ అరవింద్ తెలిపారు.అదేవిధంగా జిల్లా ఆరోగ్య శాఖా ఆదేశాల మేరకు . మంగళవారం కూడా సర్వే కొనసాగుతుందని డాక్టర్ అరవింద్ అన్నారు.శాఖాపురం గ్రామంలో అన్ని ఇల్లులు సర్వే పూర్తి నిర్వహించనున్నారని తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరాల బారిన పడిన వారి నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తూ వైద్య సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేకూరి సూర్యనారాయణ , జిల్లా ఆరోగ్య అధికారులు, డాక్టర్ రమ్య , ప్రభాకర్ మిర్యాల్గూడ డివిజన్ హెచ్ ఈవో, జ్యోతిఎంఎల్ హెచ్ పి,మేరిస్టెల్లా పిహెచ్ ఎన్ ,ఎంఎల్ హెచ్ పిలు మౌనిక ,జ్యోతిక ,యునిక్ ఏఎన్ఎం,పంచాయతీ కార్యదర్శి సైదులు ,ఆశావర్కర్లు ,బారెడ్డిఅనూషారెడ్డి ,మంగ,పద్మ,పంచాయతీ సిబ్బంది నాగయ్య, సుదర్శన్, తదితరులు ,పాల్గొన్నారు.

## రామ నామం నేటికీ "ఆజా రామం"

**నెల్లికుదురు, ఆగస్టు,03, (ప్రజాజ్యోతి):** రామ నామం నేటికీ అజా రామమేనని దేవాదాయ ఎండోమెంట్ ట్రస్ట్ అధ్యక్షులు వెలుకుచి నాగయ్య శాస్త్రి కొనియా డారు.మానవ సంబంధాలు దూరమై యాంత్రికమైన జీవితం గడుపుతున్న ప్రస్తుత సమాజంలో మానవీ యమైన విలువలను ఆప్యాయత అనురాగాలను వ్యక్తుల మధ్య పెంపొందిం చాలని సమాజం స్నేహపూ ర్వకమైన కుటుం బాలుగా మెదలాలని ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తా యన్నారు.సోమవార మండలంలోని రాజుల కొత్తపల్లి, శ్రీరామగిరి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్ర మహోత్సవాలని పురస్క రించుకొని నిర్వహిస్తున్న శ్రీరాముని హృదయ కళశా నికి గ్రామస్తులు రామాలయ భక్తులు స్థానిక శివాలయం లో అపూర్వ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం శ్రీరామగిరి ఆధ్యాత్మిక సౌరభం సంతరించుకున్నది.

## రూ.20 లక్షల విలువైన 102 మొబైళ్లను బాధితులకు అందజేసిన ఎస్పీ నరసింహ

### -సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి-ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీసులా వ్యవహరించాలి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(ప్రజాజ్యోతి):** ప్రజల భద్రత,రక్షణ కోసం పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు.జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 14వ సెల్‌ఫోన్ రికవరీ మేళాలో సుమారు రూ.20 లక్షల విలువైన 102 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలక సాధనంగా మారిందని, కమ్యూనికేషన్, ఆన్‌లైన్ విద్య, బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు, వ్యక్తిగత సమాచారం వంటి అనేక అవసరాలకు వినియోగిస్తున్నందున దానిని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్‌లో నమోదు చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు.గత ఏడాది కాలంలో జిల్లాలో 1,846 మొబైల్ ఫోన్లను రికవరీ చేయగా, ఇప్పటివరకు మొత్తం రూ.4.80 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేసినట్లు వెల్లడించారు. ఒక్కో మొబైల్ రికవరీ వెనుక సైబర్ వారియర్స్, ఐటీ కోర్, సాంకేతిక బృందం, పోలీసు సిబ్బంది విశేషంగా శ్రమిస్తున్నారని అభినందించారు.సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తక్కువ వడ్డీ రుణాలు, భారీ లాభాలు, బహుమతులు, డిజిటల్ అరెస్ట్ వంటి పేర్లతో జరిగే మోసాలను నమ్మి అపరిచితులకు డబ్బులు పంపవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మహిళలు, బాలల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, సమాజాన్ని డ్రగ్స్, గంజాయి రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, నేరాలపై సమాచారం అందించే ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీసేనని పేర్కొంటూ,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ప్రజలు పోలీసులకు మిత్రులుగా ఉంటూ నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు.రికవరీ చేసిన మొబైల్ ఫోన్లు తిరిగి అందుకోవడంతో బాధితులు జిల్లా ఎస్పీతో పాటు పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.సి ఈ ఐ ఆర్ ద్వారా మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించడంలో కృషి చేసిన ఐటీ కోర్, సైబర్ వారియర్స్, సంబంధిత పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటీ కోర్ సిబ్బంది, సైబర్ వారియర్స్, మొబైల్ ఫోన్లు పొందిన బాధితులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలి

### -పెండింగ్ ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని అధికారులకు కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశం
### -టీజీ ఐపాస్ కమిటీ సమావేశంలో డీఐపీసీ ప్రతిపాదనలకు ఆమోదం



**భువనగిరి, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** జిల్లాలో కొత్త పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను జాప్యం లేకుండా సకాలంలో మంజూరు చేసి పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో టీజీ ఐపాస్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా వేగంగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా హెచ్ఎండీఏ , పీసీబీ (కాలుష్య నియంత్రణ మండలి) పరిధిలో పెండింగ్‌లో ఉన్న అనుమతులను తక్షణమే క్లియర్ చేసి పారిశ్రామికవేత్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ (డీఐపిసి) పరిధిలో ఏడుగురు ఎస్టీ లబ్ధిదారులకు రాయితీ మంజూరు చేయడంతో పాటు నాలుగు పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాల (రా మెటీరియల్) మంజూరుకు ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఏడుగురు ఎస్టీ లబ్ధిదారులకు సుమారు రూ.17.50 లక్షల రాయితీ మంజూరుకు కమిటీ సభ్యులతో చర్చించి ఆమోదం తెలిపినట్లు వివరించారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్, రవాణా శాఖ అధికారి నరేష్, కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.వీందర్, రవాణా శాఖ అధికారి నరేష్, కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్తగూడ గంగారం మండలంలో రాష్ట్ర మంత్రి సీతక్క పర్యటన

**కొత్తగూడ ఆగస్టు 03ప్రజాజ్యోతి** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ,గంగారం మండలంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విస్తృతంగా పర్యటించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి.. కొత్తగూడ నూతన మండల పార్టీ అధ్యక్షులు రూప్ సింగ్ తో పాటు గతంలో పనిచేసిన మాజీ అధ్యక్షులు వజ్జ సారయ్య ను, గంగారం మండలం నూతన మండల కమిటీ అధ్యక్షులు ముడిగ వీరభద్ర తో పాటు మాజీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లను ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ పార్టీలో నిరంతరం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఆ గుర్తింపులో భాగంగానే కష్టపడిన యువతకు ఈ రోజు పదవులు దక్కాయని పేర్కొన్నారు. సీనియర్ల అనుభవాలను పరిగణనలోకి తీసుకుంటూ, కొత్తగా పదవులు పొందిన యువ నాయకులు వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ పునర్ వైభవానికి పాటుపడాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం (బీఆర్ఎస్ )యువతను కేవలం రెచ్చగొట్టి పాలన సాగించిందే తప్ప, వారికి చేసిందేమీ లేదని మంత్రి దుయ్యబట్టారు. 'ఇంటికో ఉద్యోగం' ఇస్తామంటూ గతంలో నిరుద్యోగులను నమ్మించి వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.